# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / ( LITERATURE )

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed : **Three** Hours*

గరిష్ఠ మార్కులు : **250**
*Maximum Marks : **250***

---

### ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1.** (a) ఈ క్రింది పద్యంలోని వస్తు రసభావశిల్పాలను వ్యాఖ్యానించండి : *10*

ఇదిమునినాథకన్యయనియెంతయునిస్పృహవృత్తినున్ననా
హృదయమురాజపు త్రివనియిక్కమలాక్షినిజాభిజాత్య సం
పదవైఱిఁగించివన్ మదన బాణపరంపర కిప్పుడుండనా
సృదమయి సంచలించెనళిపాతవికంపిత పంకజాకృతిన్

(b) ఈ కింది పద్యంలోని నాటకీయశిల్పాన్ని వివరించండి : *10*

"ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మనవిడ్చి వెండ్రుకల్
దావలచేతఁబూని యసితచ్ఛవిఁబొల్చుమహాభుజంగమో
నావిలసిల్లి వ్రేలఁగ మనంబున ఁబొంగు విషాదరోషవముల్
గావఁగలేకబాష్పములుఁగ్రమ్మగదిగ్గన వేచి యార్తయై"

(c) ఈ కింది పద్యంలోని వ్యక్తమవుతున్న అస్తిత్వ దృక్కోణాన్ని వ్యాఖ్యానించండి : *10*

"అరుణగభస్తి బింబముద యాద్రిపయిం బొడ తేరగిన్నెవోఁ
బెరుగును వంటకంబు వడపిందియలుం గుడువంగఁబెట్టుని
ర్భర కరుణాధురీణయగు ప్రాణము ప్రాణముతల్లి యున్నదే ?
హరహర ! యెవ్వరింక ఁగడుపారసి పెట్టెదరోప్పితాన్నముల్"

(d) ఈ క్రింది పద్యంలో ప్రస్ఫుటమయ్యే సంభాషణావైచిత్రిని వివరించండి : *10*

"ఇట్టినిరర్థునెందుఁగన, మేమనబోయిన నీవుమిక్కిలిన్
దిట్టెదు, నాదుసంపదకు దిక్కగుచున్ మొగ మొల్క నీకిఁకన్
బుట్టునొ యంటిమే, నితని పోడిమిఁగంటిమ ! వట్టిగొడుతా
కట్టితఁడెంతయున్న నినుఁగాఱియ పెట్టుట వెళ్ళఁగొట్టినన్"

(e) వర్ణవిన్యాసవక్రతదృష్ట్యా ఈ పద్యాన్ని విశ్లేషించండి : *10*

"రాజులుకాంతియందు, రతిరాజులు రూపమునందు, వాహినీ
రాజులు దానమందు, మృగరాజులు విక్రమ కేళియందుగో
రాజులుభోగమందు, దినరాజులు సంతత తేజమందురా
రాజులు మానమందు నగురమ్మున రాజకుమారు లందఱున్"

**Q2.** (a) దుష్యంత చరిత్రలో నన్నయ గారి ప్రసన్నకథాకవితార్థయుక్తిని వివరించండి. *20*

(b) గుణనిధికథలో శ్రీనాథుడు ప్రదర్శించిన పద్య నిర్మాణంలో భాగంగా రీతి సౌందర్యాన్ని విశ్లేషించండి. *20*

(c) ఆంధ్ర నాయకశతకంలో వ్యాజస్తుతి అలంకార వైభవాన్ని విశదీకరించండి. *10*

**Q3.** (a) శ్రీకృష్ణరాయబార ఘట్టంలోని నాటకీయ శిల్పాన్ని వివరించండి. *20*

(b) సుగాత్రీశాలీనుల కథలో పింగళి సూరన ప్రదర్శించిన ప్రబంధ వక్రతనువివరించండి. *20*

(c) కాసుల పురుషోత్తమ కవికి శతకసాహిత్య రచనా సంవిధానాన్ని, పరిచయం చేయండి. *10*

**Q4.** (a) మొల్లరామాయణం బాలకాండలో కనిపించేప్రబంధ లక్షణాలను వివరించండి. *20*

(b) దుష్యంతుని ఆస్థానంలోని శకుంతల ప్రసంగం నేటి ఆధునిక స్త్రీకి కలిగించే స్ఫూర్తిని విశ్లేషించండి. *20*

(c) శ్రీకృష్ణ రాయబారంలో తిక్కన ప్రతిపాదించిన రాజకీయకోణాన్ని విశదీకరించండి. *10*

## SECTION B

**Q5.** (a) కాల్పనిక భావావేశంలో కూడిన ఈ పద్యాన్ని రసదృష్ట్యా వ్యాఖ్యానించండి : *10*

ఇమ్ముగకాకుళమ్ముమొదలీ వఱకుంగల యాంధ్ర పూర్వరా
జ్యమ్ముల పేరు చెప్పిన హృదంతరమేవొ చలించిపోవునా
ర్ద్రమ్మగు చిత్తవృత్తుల పురాభవ నిర్ణయమేని నెన్నిజ
న్మమ్ములు గాఁగనీతనువునన్ ప్రవహించునొ యాంధ్రరక్తముల్

(b) ఈ క్రింది పంక్తులలోని మానవ స్వభావాన్ని వ్యాఖ్యానించండి : *10*

"నిప్పులు చిమ్ముకుంటూ నెత్తురు క్రక్కుకుంటూ
నింగికి నేనెగిరి పోతే నేలకు నేరాలి పోతే
నిబి డాశ్చర్యంతో వీరు – నిర్దాక్షిణ్యంనా వీరే" –

(c) ఈ క్రింది పద్యంలో ధ్వనించే జీవన సంవేదనను వ్యాఖ్యానించండి : *10*

ఎంతకోయిల పాట వృథ యయ్యెనోకదా !
చిక్కు చీకటివనసీమలందు
ఎన్నివెన్నెలవాగులింకిపోయెనోకదా !
కటికకొండల మీదమిటకరించి
ఎన్నికస్తురిజింకవీడేరెనోకదా !
మురికితిన్నెలమీద పరిమళించి
ఎన్నిముత్తెపురాలు భిన్నమయ్యె నొకదా !
పండితనవెదురుజొంపములలోన
ఎంతగంధవహనమెంత తంగెటి జున్ను
యెంతరత్నకాంతి యెంతశాంతి
ప్రకృతిగర్భమందు భగ్నమైపోయెనో
పుట్టరాని చోట పుట్టుకతన

(d) భావోద్యోగ మాధురీ దృష్టితో ఈ పద్యాన్ని వ్యాఖ్యానించండి : 10

"తావులతోడ దేనియల ధారల జిప్పిలు వేణుగేతికా
రావముతోడ మందగతులన్ జను మారుతముల్ విశాల బృం
దావన వీధులందుయమునానవ భంగ మృదంగ వాద్యముల్
ప్రోవస్ఫురింపగా వలపు తొందర పెట్టగ బోతినొంటియై"

(e) వర్ణనాత్మక దృష్టితో ఈ పంక్తులలో వ్యక్తమౌతున్న వైశిష్ట్యాన్ని తెలుపండి : 10

"పృథివి నాయమ జఘన పీఠమ్మునంజూచి
జలమామెకంటి పాపల లోతులజూచి
తేజమ్ము నామె ముఖ రాజీవమున గాంచి
వాయుగతినామె నిశ్వాసముల గుర్తించి
ఆకాశమామె మధ్యమునందు గమనించి
నిఖిల సృష్టికి లకుమనే ప్రతీకగనెంచి" –

**Q6.** (a) ఆధునిక కథానికకు గురజాడ అప్పారావు చేసిన దోహదాన్ని తెలుపండి. 20

(b) వస్త్వాశయరీతిలో ఆంధ్రాభిమానాన్ని ప్రబోధించిన కావ్యాలలో "ఆంధ్ర ప్రశస్తి" స్థానాన్ని విశదీకరించండి. 20

(c) మధ్యతరగతి భేషజాన్ని ఆత్రేయ యన్.జి.వో నాటకంలో చిత్రించినవైనాన్ని విశ్లేషించండి. 10

**Q7.** (a) కృష్ణశాస్త్రి సహృదయుల హృదయాలలోని మధురవిరహాన్ని మేలుకొలిపితీరును వివరించండి. 20

(b) శ్రీశ్రీ కలగన్న జగన్నాథరథం ఏమిటి ? ఆరథం నడిచే మార్గం ఏమిటి ? వ్యక్తీకరించండి. 20

(c) "అల్పజీవి" నవలలోని చైతన్య స్రవంతి శిల్పాన్ని విశదీకరించండి. 10

**Q8.** (a) దళిత కవిత్వానికి 'గబ్బిలం' – కలిగించిన స్ఫూర్తిని, దాని వైశిష్ట్యాన్ని విశదీకరించండి. *20*

(b) లకుమ పాత్రచిత్రణలో నారాయణరెడ్డి చూపిన ప్రతిభావిశేషాన్ని వివరించండి. *20*

(c) ఆధునిక సమాజ చరిత్ర నిర్మాణంలో శారద లేఖలు కలిగించే వికాసాన్ని వివరించండి. *10*